# రామదాసు జయంతి ఉత్సవాలకు రండి.



♦ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు అహ్వానం.

**నేలకొండపల్లి, జనవరి 14 ప్రజా జ్యోతి:** ఈ నెల 23 నుంచి జరగనున్న భక్తరామదాసు జయంతి ఉత్సవాలకు రావాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ను

మిగతా 2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 15 | జనవరి | 2026 ♦ పేజీలు : 3



# ఘనంగా భోగి పండుగ సంబరాలు...



♦ హాజరైన మధుబాబు
♦ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందిద్దాం మధుబాబు

**సత్తుపల్లి జనవరి 14(ప్రజాజ్యోతి ):** మండల పరిధిలోని గంగారం గ్రామంలో హిందువులకు అతి పవిత్రమైన సంక్రాంతి పండుగను గంగారం గ్రామ అభివృద్ధి ప్రదాత,మాజీ వైస్ ఎంపీప, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసరి వెంకటరామిరెడ్డి(చిట్టి నాయన)

మిగతా 2 లో...



# ప్రజాజ్యోతి పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన టౌన్ ఏసిపి రమణమూర్తి

• ప్రజా జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరించిన టౌన్ ఏసిపి రమణమూర్తి
• ఏసిపి కార్యాలయంలో ప్రజాజ్యోతి పత్రిక ఆవిష్కరణ

బుధవారం స్థానిక టౌన్ ఏసిపి కార్యాలయంలో ప్రజా జ్యోతి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఏసిపి రమణమూర్తి ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికా రంగం సమాజానికి దిక్సూచి వంటిదని కొనియాడారు.సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ఎండగట్టడంలో పత్రికలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. ప్రజా జ్యోతి పత్రిక నిష్పక్షపాతంగా వార్తలను అందిస్తూ ప్రజల ఆదరణ పొందడం అభినందనీయమన్నారు.ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా వారధిగా నిలుస్తుందని తెలిపారు.పోలీసు వ్యవస్థకు, ప్రజలకు మధ్య సత్సంబంధాలు పెంపొందించడంలో పత్రికల సహకారం అవసరమని చెప్పారు.క్రైమ్ వార్తలతో పాటు సామాజిక చైతన్యాన్ని కలిగించే కథనాలపై దృష్టి సారించాలని సూచించారు.బాధ్యతాయుతమైన జర్నలిజంతో సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు.క్యాలెండర్ ను ఎంతో ఆకర్షణీయంగా,సమాచారంతో కూడినదిగా రూపొందించిన పత్రికా యాజమాన్యాన్ని అభినందించారు.పత్రికా విలేకరులు ఎల్లప్పుడూ నిశితంగా పరిశీలిస్తూ వాస్తవాలను వెలికితీయాలని ఆకాంక్షించారు.కొత్త సంవత్సరంలో ప్రజా జ్యోతి పత్రిక మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీస్సులు అందజేశారు.శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు తీసుకునే నిర్ణయాలను ప్రజల్లోకి వేగంగా తీసుకెళ్లాలని కోరారు.నిరంతరం కష్టపడి వార్తలను సేకరించే విలేకరుల శ్రమ ప్రశంసనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి పత్రికా ప్రతినిది అంతోటి శ్రీనివాస్, టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ 2843 ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నానాబాల రామకృష్ణ,మండల ఆర్ సి జగదీష్ పాల్గొన్నారు.పత్రికా రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమిస్తూ ముందుకు సాగాలని ధైర్యం చెప్పారు.నైతిక విలువలతో కూడిన వార్తా రచనలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు.చివరగా, పత్రికా సిబ్బందికి,పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పత్రికా జిల్లా బ్యూరో అంతోటి శ్రీనివాస్ ఏసిపి రమణమూర్తి కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఆయన చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ జరగడం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు.

# మన సంప్రదాయాలను, సంస్కృతులను భావితరాలకందించాలి.

♦ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య.



**కారేపల్లి, జనవరి 14, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య స్వగ్రామమైన టేకులగూడెం గ్రామంలో సిపిఐ ఎంఎల్(మాస్ లైన్),పివైఎల్,పిఓడబ్ల్యు,పిడి ఎస్ యు సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలోని మహిళలందరూ ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రికెట్,వాలీబాల్ తో పాటు పలు రకాల పోటీలను ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం స్థానిక సర్పంచ్ గుమ్మడి సందీప్ అధ్యక్షతన జరిగిన ఉత్సవ ముగింపు వేడుకలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య,సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర నాయకుడు పోటు రంగారావులు మాట్లాడుతూ

మిగతా 2 లో...

## రామదాసు జయంతి ఉత్సవాలకు రండి.



(మొదటి పేజీ తరువాయి... )

నిర్వహాకులు అహ్వానించారు. బుధవారం హైద్రాబాద్ నుంచి మధిర వెళ్తున్న భట్టి మండలం లోని పైనంపల్లి టోలేట్ వద్ద స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భక్తరామదాసు విద్వత్ కళాపీఠం ప్రతినిధులు కలిసి అహ్వాన పత్రిక ను అందించారు. ఈ నెల 23 నుంచి 25 వరకు జరిగే ఉత్సవాలలో పాల్గొనాలని కోరారు. ఉత్సవాల ఏర్పాట్లు, జరిగే కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ పి –బచ్చలకూరి నాగరాజు, కొమ్మినేని రమేష్ బాబు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, జెర్రిపోతుల బాబి, విద్వత్ కళాపీఠం ప్రతినిధులు సాధు రాధాకృష్ణమూర్తి, పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా భోగి పండుగ సంబరాలు...



(మొదటి పేజీ తరువాయి... )

వారి తనయుడు గ్రామ ప్రజా సేవకుడు, గంగారం గ్రామ శ్రీమంతుడు దాసరి మధు మోహన్ రెడ్డి (మధుబాబు) ఆధ్వర్యంలో భోగి పండుగ వేడుకలను ఘనంగా బుధవారం నిర్వహించినారు. ఈ సందర్భంగా తెల్లవారు జామున నుండి తూర్పు బజారు, నాచారం రోడ్డు,గట్టు బజార్,ఎస్సీ కాలనీ,జలగం నగర్,ఎం వి పాలెం పలుచోట్ల భోగిమంటలను ఏర్పాటు చేసి ఆయన ఆధ్వర్యంలో వేడుకల్లో పాల్గొన్నారు. చిన్నారులకు ఆయుష్ పెరిగేలా భోగి పండ్లు పోసి దీవించారు. సుమారు 500 మందికి వంట చేసేందుకు వీలుగా బల్లలు,గిన్నెలు సామాగ్రిని ఉచితంగా అందజేశారు. హరిదాసులకు దానం చేస్తూ,గంగిరెద్దులకు పూజలు నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం సంస్కృతికి సాంప్రదా యాలకు నిలయమైనదని, భవిష్యత్ తరాలకు వీటిని మనం రాబోయే తరాలకు అందజేయాలని,నేటి యువతకు ఇలాంటి సాంప్రదాయాలు పరిచయం చేస్తేనే,వారు కూడా వచ్చే తరాలకు వీటిని పంచుతారని తెలియజేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఇంట సంతోషాల పంట ఉండాలని,రైతులకు పంటలు చేతికొచ్చిన ఆనందంలో గోమాతలకు పూజలు చేసి, ప్రకృతికి ప్రసాదం అందించి,కొత్త బట్టలు, పిండి వంటలతో సుఖ సంతోషాలతో ఉంటున్నారని వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ మొత్తం తిరుగుతూ, ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ,ఏమైనా సమస్యలు ఉన్నాయా,ఇంకా మీకేమైనా అభివృద్ధి కావాల, ప్రతి ఇంటింటికి తిరిగి పలకరిస్తూ అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, మధుబాబు యూత్ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మన సంప్రదాయాలను, సంస్కృతులను భావితరాలకందించాలి.



(మొదటి పేజీ తరువాయి... )

తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ జేశారు. తెలుగు పండుగలు మన సాంప్రదాయానికి ప్రతీకలని, మన సంస్కృతి మనతోనే ఆగిపోకుండా భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యంగా పిల్లలకు మన పండుగల యొక్క విశిష్టతను వివరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసి నాయకులు చంద్ర అరుణ, గుమ్మడి అనురాధ, గోకినపల్లి లలిత, సత్తిరెడ్డి,కోయ్యల శ్రీను, బాలు, పృధ్వి,పివై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు రాకేష్,నేతలు మోహన్ రావు, ఉప సర్పంచ్ బిక్కసాని భాస్కర్, సక్రు, వేములపల్లి వీరన్న, మాజీ సర్పంచ్ అనసూర్య, వార్డు సభ్యులు,రంగ్య మొగిలి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ద్రోన్ కెమెరాల సహాయంతో కోడి పందేల స్థావరాలపై పోలీసుల దాడులు





**సత్తుపల్లి జనవరి14(ప్రజా జ్యోతి)** ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ ఆదేశాల మేరకు కోడి పందేల పై ప్రత్యేక దృష్టి డ్రోన్ల సహాయం (డ్రోన్ సర్వేలన్స్)తో కోడి పందేలు జరుగుతున్న స్థావరాలను గుర్తించడంలో ఖమ్మం జిల్లా పోలీసులు నిమగ్నమయ్యారు.సత్తుపల్లి సరిహద్దు ప్రాంతాల్లో డ్రోన్ల నిఘా బృందాలు దాడులు నిర్వహించి కోడి పందేలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా సంక్రాంతి సమయంలో నిషేధిత జూద కార్యక లాపాలను అరికట్టడానికి, నిఘా పెంచి, నిందితులను పట్టుకోవడానికి డ్రోన్ కెమెరాలను ఉపయోగించి కోడి పందేలను పర్యవేక్షిస్తున్నారు,పోలీసులు డ్రోన్ కెమెరాలను ఎగురవేసి, కోడి పందేలు జరుగుతున్న ప్రాంతాలను, జనసమూహాలను, పందేల రాయుళ్లను గుర్తించడం సులభమవుతోందని సత్తుపల్లి ఇన్స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీహరి తెలిపారు.చట్టాన్ని అమలు చేయడం కోడి పందేలు, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టడం,శాంతిభద్రతలను కాపాడటం పోలీసుల లక్ష్యంగా డ్రోన్ల ద్వారా సమాచారం సేకరించి, దాడులు నిర్వహి స్తున్నామని తెలిపారు.నిషేధిత కార్యకలాపాలలో పట్టుబడిన వారిపై చర్యలు తీసుకోవడం,కోడి పందేలకు స్థలాలు కేటాయించిన వారిపై కూడా చర్యలు తీసుకోవడం.సంక్షిప్తంగా, డ్రోన్ కెమెరాల ద్వారా కోడి పందాల నిఘా, నియంత్రణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారు.

## సామాజిక సేవకుడు డాక్టర్ రెడ్డి శ్రీనివాస్ రావు కి ఘన సన్మానం



**కల్లూరు జనవరి 14 ప్రజా జ్యోతి** కల్లూరు మండలం చిన్నకోరుకొండి గ్రామములో మలేషియా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ పొందిన రెడ్డి శ్రీనివాసరావు కి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం చిన్నకోరికండి గ్రామ పెద్దలు, యువజన నాయకుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరియు పలువురు డాక్టర్ రెడ్డి శ్రీనివాసరావు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గీతా నారపరెడ్డి , వైస్ ప్రెసిడెంట్ రెడ్డి సుబ్బారావు , పగడాల వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ రెడ్డి తిరుపతిరావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ చావా వెంకటేశ్వరరావు గారు, రెడ్డి వెంకటేశ్వరరావు గారు, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ తోట కనకారావు, చినాల వెంకటేశ్వరరావు, తోటకూర శేషగిరిరావు, వడ్లమూడి కృష్ణమూర్తి, ఇంటి తిరుపతిరావు, ఇంటి శ్రీనివాసరావు, మాడుల్గా రాములు, రిటైర్డ్ డి ఈ చిన్నపుల్ల దాస్, కంభంపాటి రామారావు, నామ శేషయ్య, ఉప్పి నాయుడు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలి

♦ **మారిశెట్టి వెంకటేశ్వరరావు!!**



**నేలకొండపల్లి, జనవరి 14 ప్రజా జ్యోతి:** అర్ధరాత్రి జర్నలిస్టులను భయభ్రాంతులకు గురిచేసి అక్రమంగా అరెస్టు చేయటాన్ని తీవ్రంగా ఖండించిన నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వెంక టేశ ్వర రావు. మాట్లాడుతూ... పండుగ పూట కుటుంబ సభ్యులతో గడపకుండా జర్నలిస్టులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను బేషరతుగా వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ఏమైనా తీవ్రవాదులా అర్ధరాత్రి అరెస్ట్ చేయటానికి అని అన్నారు. మీడియా స్వేచ్ఛ పై దాడి చేయడం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవటమేనని అన్నారు.

## అంగరంగ వైభవంగా భోగి వేడుకలు



**నేలకొండపల్లి, జనవరి 14 ప్రజా జ్యోతి:** మండలం లోని వివిధ గ్రామాలలో బోగి వేడుకలు అంగరంగ వైభంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచి ఉత్సవాలు చేపట్టారు. నేలకొండపల్లి లో పలు దేవాలయాలలో గోదాదేవి కళ్యానం నిర్వహించారు. కోరట్లగూడెంలో బోగి మంటల వద్ద సందడి చేశారు. బచ్చలకూరి నాగరాజు, కొత్తపల్లి సాయి, గడిపల్లి నవీన్, షేక్ సైదా, షేక్ మహబూబ్, పాషా, గడిపల్లి శ్రీను, షేక్ లాల్ పాషా, షేక్ నజీర్ తదితరులు పాల్గొన్నారు. నేలకొండపల్లి లో జరిగిన సంబురాలలో జెర్రిపోతుల అంజిని, రాయపూడి రోహిత్ తదితరులు పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో భోగి సంబురాలు ఘనంగా నిర్వహించారు.

## ఆరెగూడెంలో ముగ్గుల పోటీలు



**నేలకొండపల్లి, జనవరి 14 ప్రజా జ్యోతి:** మండలం లోని ఆరెగూడెం లో బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున పోటీలో పాల్గొన్నారు. పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి సుజాత, రెండో బహుమతి గొలుసు' పవిత్ర, మూడో బహుమతి వీనింద్ర, నాల్గొవ బహుమతి ధనమ్మ, ఐదో బహుమతి స్వర్ణ లు పొందారు. కాగా పోటీలో పాల్గొన్న 110 మంది కి ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్డె విశాల, వార్డు సభ్యురాలు గొలుసు మణి, గొరింట్ల అనంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రామ నరసయ్య నగర్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు









- విజేతలకు బహుమతులు అందజేసిన కుంచవరపు రాంబాబు

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** నేటి ఆధునిక కాలంలో కనుమరుగవుతున్న మన భారతీయ సంప్రదాయాలను,గ్రామీణ క్రీడలను పునరుద్ధరించడమే లక్ష్యంగా కొణిజర్ల మండలం రామ నరసయ్య నగర్ గ్రామంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ శ్రీ జయ విలాసని డెవలపర్స్ డెవలపర్స్ అధినేత కుంచవరపు రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలు గ్రామస్తులలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.సంప్రదాయాలకు పెద్దపీట పల్లెటూరి వాతావరణాన్ని ప్రతిబింబించేలా, మన పాత కాలపు ఆటలను, ఆచారాలను గుర్తుచేస్తూ ఈ కార్యక్రమాన్ని రాంబాబు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.ఉత్సాహంగా క్రీడా పోటీలు గ్రామంలోని, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ముగ్గుల పోటీలలో గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలు ముగిసిన వెంటనే,విజేతలకు ఏమాత్రం ఆలస్యం చేయకుండా కుంచవరపు రాంబాబు స్వయంగా బహుమతులను అందజేశారు.గెలిచిన విజేతలను అభినందిస్తూ,వారిలోని ప్రతిభను కొనియాడారు.ఆదర్శంగా రామ నరసయ్య నగర్ కొణిజర్ల మండలంలోనే సంప్రదాయాలను గౌరవించడంలో ఐక్యతను చాటడంలో రామ నరసయ్య నగర్ ప్రథమ స్థానంలో నిలిచిందని ఈ సందర్భంగా రాంబాబు పేర్కొన్నారు.సామాజిక బాధ్యత వ్యాపారవేత్తగానే కాకుండా,సమాజం పట్ల బాధ్యతతో పండుగ పూట అందరి ముఖాల్లో చిరునవ్వు చూడటమే తన లక్ష్యమని ఆయన తెలిపారు.కుంచవరపు రాంబాబు మాటల్లో మన మూలాలను మర్చిపోకూడదనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టాం. రామ నరసయ్య నగర్ ప్రజల ఆత్మీయత,ఉత్సాహం చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది.భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా, సాంస్కృతిక కార్యక్రమాలను శ్రీ జయ విలాసని డెవలపర్స్ తరపున కొనసాగిస్తాం.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువజన సంఘాల సభ్యులు, శ్రీ జయ విలాసని డెవలపర్స్ ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడంతో గ్రామస్తులు శ్రీ జయ విలాసని డెవలపర్స్ అధినేత రాంబాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# తోట కుటుంబం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

- ఉత్సాహంగా పాల్గొన్న 46,47,48 డివిజన్ల
- మహిళా మణులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** స్థానిక 48వ డివిజన్లోని రామాలయం సెంటర్ లో డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది.ఈ ముగ్గుల పోటీలలో 46,47,48 డివిజన్ల వందలాది స్థానిక మహిళలు ఉత్సాహంగా రంగురంగుల ముగ్గులను వేస్తూ విభిన్న రకాల కళలతో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు.ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొని ముగ్గులు వేసిన మహిళా మణులకు డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ కళా నైపుణ్యంతో ప్రదర్శించిన ముగ్గులను మహిళా జడ్జిలతో పరివేక్షించి ప్రతిభ కనబరిచిన ముగ్గులకు ప్రధమ, ద్వితీయ తృతీయ బహుమతులను రాజ్య సభ సభ్యులు ఎంపీ వద్ది రాజు రవిచంద్ర,జిల్లా బి ఆర్ ఎస్ నాయకులు ఆర్ జె సి కృష్ణ,పగడాల నాగరాజు, కిరణ్, ఆకుల గాంధీ, డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథులుతో విజేతలకు బహుమతులను అందించారు. అదేవిధంగా ప్రత్యేక 10 బహుమతులను పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు కన్సోలేషన్ బహుమతిని, అందించి ప్రత్యేక పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ సంక్రాంతి పండగ అంటే సూర్యుడు ధనస్సు రాశి నుండి మకర రాశిలోకి ప్రవేశించే రోజు జరుపుకునే ప్రధాన హిందూ పంట పండుగని ఈ పండగను మూడు రోజులుగా మొదటిరోజు భోగి తో మకర సంక్రాంతి, కనుముగా జరుపుకునే ప్రత్యేకమైన పండుగని ఈ పండుగ రోజులలో పిండి వంటలు, రంగురంగుల కలర్స్ తో ముగ్గులు , గంగిరెద్దుల ఆటపాటలు, కోడి పందాలు, గోపూజతో కుటుంబం అంతా సంతోషంగా జరుపుకుంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తోట రమేష్,ఎక్స్ కౌన్సిల్ సభ్యులు వంగాల వెంకట్,డివిజన్ అధ్యక్షులు చేతి కృష్ణ,మైనారిటీ నాయకులు బాబా,డివిజన్ బాధ్యులు కిషన్ నాయక్, రాకం శ్యామ్ దొడ్డ వెంకటేశ్వర్లు,రమేష్ యూత్ పాల్గొన్నారు.






## ఘనంగా భోగి వేడుకలు





**సత్తుపల్లి జనవరి14(ప్రజా జ్యోతి )** పట్టణములోని కాకర్లపల్లి రోడ్ వెంకటేశ్వర రెసిడెన్సి బహుళ అంతస్తుల భవనవాసులు సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భోగి పండుగను పురస్క రించుకొని తెల్లవారు జామున భోగి మంటలు వేసి ఆవు పేడతో తయారుచేసిన పిడకలను భోగిమంటల్లో వేసి భోగి పండుగ వేడుకలను నిర్వహించారు.. అనంతరం స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి గృహాలను మామిడి తోరణాలు, పూలతోరణాలు,అరటి , కొబ్బరి మట్టలు , చెరుకు గడలు,గాలిపటాలతో అలంకరించారు. మహిళలుఇంటి ముంగిళ్లను మన సాంస్కృతి,సాంప్రదాయాలను అద్దం పట్టేలా హరిదాసు, గంగిరెద్దు,చెరుకు గడలు, గాలిపటాలు, మట్టి కడవలో పాలు పొంగుతున్న దృశ్యాలను తెలియజేసే విధంగా ముగ్గులను వేశారు.ఆవు పేడతో తయారుచేసిన గొబ్బిళ్ళను ముగ్గులలో ఉంచి పసుపు, కుంకుమ, రేగిపళ్ళను గొబ్బెమ్మల్లో ఉంచారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా హరిదాసు చప్పిడి రమణను ఘనంగా సన్మానించారు. .ఈ కార్యక్రమంలో బండారు ఉమామహేశ్వరరావు, సంధ్యారాణి, పూరేటి శ్రీనివాసరావు, రాజ్యలక్ష్మి, సత్యలక్ష్మి, శ్రీనివాసరావు, పలువురు దంపతులు, బండారు సాయి శ్రీరామ్, కావ్య లక్ష్మి,పూరేటి వరుణ్ పాల్గొన్నారు.

## నేను పతంగిని గాలిలో ఎగరటం అంటే నాకు ఇష్టం




**ఖమ్మం – వైరా జనవరి 14 ప్రజా జ్యోతి** నేను గాలిపటాన్ని (పతంగిని ) నన్ను మొదటిసారిగా టోపీకి దారం కట్టుకొని తలకు పెట్టుకున్న వ్యక్తుల నుండి గాలిలోకి లేచాను. అప్పుడు గుర్తించారు నన్ను. పతంగుని మానవులు నన్ను గాలిలో ఎగరేయటం నేర్చుకున్నారు. నేను జ్ఞాపకాల గుర్తుని, బాల్య స్మృతులను గుర్తు చేస్తాను. గాలిలో నేను తిరుగుతూ,మెలికలు తిరుగుతాను, మీ జీవితంలో అనుభూతిని గుర్తు చేస్తాను. నేను కిందకి పైకి ఎగురుతున్నప్పుడు, మీ జీవితంలో కూడా ఒడిదోడుకుల్ని గుర్తు చేస్తాను. మీరు ఆర్థిక అభివృద్ధి చెందుతూ ఉంటారు. ఒకసారి మీరు పడిపోతారు, మళ్ళీ లేచి ఆర్థికంగా నిలబడతారు, నేను కూడా అంతే పడుతూ లేస్తూ ఆకాశానికి ఎగురుతాను. మీ ఆనందానికి శీర్షిక అవుతాను మానవులందరికీ పతంగి శుభాకాంక్షలు